# ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**సంప్రదించండి : సెల్ : 99892 88546**



సంపుటి : 15 సంచిక : 308 ఆదివారం 28-06-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## వరంగల్ కుషల్ మహోత్సవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో కేంద్ర నైపుణ్యా భివృద్ధి, వ్యవస్థాపకత మంత్రి త్వశాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన వరంగల్ కుషల్ మహోత్సవ్ -- కుషల్ భారత్, వికసిత్ భారత్ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగా ణలో హైదరాబాద్ తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వరంగల్ అని పేర్కొన్నా రు. ఇప్పటికే వరంగల్ విద్యా కేంద్రంగా ఎదిగిందని, రానున్న రోజుల్లో హెల్త్ హబ్, స్పోర్ట్స్ హబ్‌గా కూడా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు.

మామునూరు విమానాశ్రయం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ద్వారా వరంగల్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు. స్థానిక యువత ఆ అవకాశా లను అందిపుచ్చుకునేలా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగాలకు అవసరమైన ప్రావీణ్యం, శిక్షణను అందించడంలో ఇలాంటి కుషల్ మహోత్సవ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కళాశాల చైర్మన్ ఓడితల సతీష్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధం కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరిన టీబీజీకేఎస్ బిఆర్ఎస్..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణం ప్రెస్ క్లబ్‌లో సాయంత్రం బిఆర్ఎస్ టీబీజీకేఎస్ నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధిపై సవాల్ చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హయాంలో వందల కోట్లతో జరిగిన అభివృద్ధి పనులపై తాము ఎక్కడైనా ఏ క్షణమైనా చర్చకు సిద్ధమని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రగతిపై మందమర్రి పట్టణం, చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో పాటు మంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో చెన్నూరులో జరిగిన అభివృద్ధి ఏంటో పాత్రికేయుల సమక్షంలో ప్రజలకు స్పష్టంగా వివరించాలని చెన్నూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్న చేసిన అభివృద్ధి చెప్పడానికి తాము మేము సిద్ధం అని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బూతు లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి..

### మాజీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీగడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి సారధ్యంలో సార్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని మాజీపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ అన్నారు. పట్టణంలో సార్ ప్రక్రియ పూర్తయ్యేవరకు 42 మంది బూత్ లెవెల్ ఏజెంట్లు లు అప్రమత్తంగా ఉండి, ప్రతీ ఒక్క ఓటరుకి తమ సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. పట్టణంలోని 20వ వార్డు లో ఇంటింటికి తిరుగుతూ ప్రక్రియ పట్ల అవగాహన లేక పెద్ద ఎత్తున ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉన్నందున బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో ఓటరు దగ్గరికి వెళ్లి సహాయ సహకారాలు అందించాలని అర్హులైన ఏ ఒక్క ఓటు తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత బి ఎల్ ఏ లదేనని ఈ ప్రక్రియపై ముఖ్యమంత్రితో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు నిత్యం వరుస సమీక్షలు జరుపుతూ పలు సూచనలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుర్ర ఆంజనేయులు గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుదారి శ్రీనివాస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు పోచంపల్లి లక్ష్మి నరసింహ దుర్గా తదితరులు, పాల్గొన్నారు.

## ఆ ప్రచారం నమ్మొద్దు..

### ఆర్టీసీ హామీలపై మంత్రి పొన్నం కీలక ప్రకటన



(ప్రత్యక్ష సాక్షి, హైదరాబాద్)

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ మేరకు కార్మిక సంఘాల డిమాండ్లు, ఆర్టీసీ విలీన ప్రక్రియపై మంత్రి ఇవాళ ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.

**అందుకే యూనియన్ ఎన్నికలు:** సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడిల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను, కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

**ఏపీలో మాదిరిగా కాకూడదనే:** ఇందులో భాగంగానే ప్రభుత్వం ఇప్పటికే గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిందని, లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను ఎన్నికల నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి త్వరలోనే గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించే దిశగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి, ఆ సంఘం నుంచి ప్రతినిధులను విలీన కమిటీలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాదిరి విలీనం తర్వాత ఇబ్బందులు కలగవద్దని గుర్తింపు కార్మిక సంఘాల నేతలను కమిటీలో చేర్చి విధివిధానాలు రూపొందించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ పరిస్థితుల్లో కొంతమంది కార్మిక సంఘాల నాయకులు గుర్తింపు సంఘాల ఎన్నికలు జరగకుండా, విలీన ప్రక్రియను కూడా వివాదాస్పదం చేసేలా వ్యవహరించడం సరికాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## వివిధ ఒలింపియాడ్లలో అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థుల ప్రతిభ..




(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు వివిధ ఒలింపియాడ్ పోటీల్లో ప్రశంసా పత్రాలు సాధించి ప్రతిభ చాటిన సందర్భంగా శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు పోటీ పరీక్షలపై కూడా అవగాహన పెంపొందించుకుని నిరంతర సాధన ద్వారా ఉన్నత విజయాలు సాధించాలని సూచించారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ప్రతిరోజూ అభ్యసిస్తూ, వివిధ ఒలింపియాడ్లు మరియు పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవచ్చని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించే అవకాశం ఉంటుందని చెప్పారు.

ఈ సందర్భంగా జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌లో ఎస్.పీ. కృష్ణచైతన్య, ఈ. లిఖిత్ కుమార్, రీజనింగ్ ఒలింపియాడ్‌లో రోహిత్ చంద్ర, ఈ. లిఖిత్ కుమార్, సైన్స్ ఒలింపియాడ్‌లో పి. గౌరీ, ఏ. రిషిత్ చంద్ర, ఎన్. వినాయక్, ఎన్. సహ్రస్ విజయ్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విజేతలకు పుష్పగుచ్చాలు, పతకాలు అందజేసి అభినందించిన డాక్టర్ నరేందర్ రెడ్డి, భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో ప్రతిభ కనబర్చి తల్లిదండ్రులు, పాఠశాలకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లు అప్పగింత ఆలస్యమైతే.. పరిహారం కోరవచ్చు : సుప్రీం

(ఢిల్లీ)

ఫ్లాట్ కొనుగోలు చేసిన తర్వాత కూడా ఆలస్యానికి పరిహారం కోరే హక్కు కొనుగోలుదారులకు ఉంటుందని సుప్రీం కోర్టు వెల్లడించింది. ఇల్లు కొన్న తర్వాత.. రియల్ ఎస్టేట్ కంపెనీల వైఫల్యానికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసే హక్కు ఉండదని భావించడం సరికాదని పేర్కొంది. ఈ మేరకు నేషనల్ కన్స్యూమర్ డిస్ప్యూట్ రీడ్రెసల్ కమిషన్ ఇచ్చిన 2016 నాటి ఉత్తర్వులను పక్కనబెట్టింది. ఢిల్లీలోని ఓ కోఆపరేటివ్ గ్రూప్ హౌసింగ్ సొసైటీలో 2003లో సభ్యుడిగా చేరి.. ఫ్లాట్ కొనుగోలు చేసిన వ్యక్తి దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ జరిపిన జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

ఫ్లాట్ స్వాధీనం విషయంలో ఎటువంటి అభ్యంతరం లేకుండానే దానిని తీసుకున్నందున.. ఫిర్యాదు దాఖలు చేసే సమయానికి సదరు వ్యక్తి 'వినియోగదారుడు' కాదనే జాతీయ కమిషన్ వాదనను సుప్రీం కోర్టు తప్పుబట్టింది. ఇరుపక్షాల మధ్య కుదిరిన ఒప్పందంలో మధ్యవర్తిత్వ నిబంధన ఉన్నంత మాత్రాన.. వినియోగదారుల ఫోరంలో అప్పీలుదారు దాఖలు చేసిన ఫిర్యాదును తిరస్కరించలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఫిర్యాదు దాఖలు చేయడానికి ముందే ఇంటిని స్వాధీనం చేసుకున్నారనే కారణంతో పిటిషనర్ 'వినియోగదారు' హోదాను కోల్పోయారని భావించకూడదని జాతీయ కమిషన్‌కు సూచించింది. వస్తువులలో లోపం లేదా సేవలలో లోపం గురించి ఫిర్యాదు చేయడానికి వినియోగదారులు 'వినియోగదారుల రక్షణ చట్టం (1986) వినియోగించుకోవాలని సుప్రీం కోర్టు సూచించింది. వినియోగదారులకు వేగవంతమైన పరిష్కారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపింది.



## 29న బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడు వరంగల్‌లో పర్యటన..





ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లాలో ఈనెల 29వ తేదీన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ గారు వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నారు, ఈ పర్యటనలో భాగంగా ఈరోజు హనుమకొండలోని వేద బ్యాంకట్ హాల్ నందు విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ మరియు మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు గార్లతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అనంతరం హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ నందు జిల్లా మరియు మండల స్థాయి నాయకులతో కలిసి జరిగిన సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# “రాజకీయ దురంధరుడు పాములపర్తి”

## పి.వి. జయంతి సందర్భంగా



సమకాలీన రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని తదనుగుణంగా సానుకూల వాతావరణం ఏర్పరచుకుని పరిపాలన సాగించిన వాడే సమర్థుడైన నాయకుడు కాగలడు అనేది అర్థశాస్త్ర రచయిత అయిన కౌటిల్యుడిగా పేరున్న చాణక్యుని అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకొని, తదనుగుణంగా నడుచుకొని బలం, బలగం లేకున్నా, దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేయ గలిగారు పి.వి. నరసింహారావు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా, నరసింహారావు కార్యదీక్షత, దార్శనికత ద్వారా ఖ్యాతి గడించారు. “పి.వి”గా లబ్ధ ప్రతిష్టులైన ఆయన బహు భాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర కోవిదులు, “అపర చాణక్యుడిగా” పేరొందారు.

ఆంధ్ర ప్రదేశ్ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్మాబాయి, సీతారామారావు దంపతులకు పి.వి జన్మించారు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలు పెట్టారు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండీ పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ “వందేమాతరం” గేయాన్ని పాడారు. తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆయనను బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుని ఇంట్లోనే ఉంటూ, 1940 నుండి 1944 వరకు ఎల్.ఎల్.బి చదివారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావుల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమం లోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నారు.

1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి, రాష్ట్ర మంత్రిగా, ముఖ్య మంత్రిగా కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో, క్రమానుగతంగా ఉన్నత పదవులను, కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞులు ఆయన. కాంగ్రెస్ హయాంలో, పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని, తన చాకచక్యంతో చాణక్యనీతితో, పూర్తి కాలం నడిపించిన మేధావి. 1957 లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగు సార్లు గెలిచారు. 1962 లో మొదటిసారి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొంది, 62 నుండి 64 వరకు న్యాయ సమాచార మంత్రిగా, 64 నుండి 67 వరకు దేవాదాయ, న్యాయ; 67 లో వైద్య ఆరోగ్య 68 నుండి 71 వరకు న్యాయ, సమాచార శాఖలను నిర్వహించారు. 77లో లోకసభకు ఎన్నికైనారు. జనవరి 1980 – జూలై 1984 కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రి; జూలై 1984 – డిసెంబర్ 1984 కేంద్ర హోం శాఖమంత్రి; నవంబరు 1984 – ఫిబ్రవరి 1985 భారత ప్రణాళికా శాఖ మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జనవరి 1985 – సెప్టెంబరు 1985 కేంద్ర రక్షణ శాఖమంత్రి, సెప్టెంబరు 1985 – జూన్, 1988 కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి; జూలై 1986 – ఫిబ్రవరి 1988 ేక ం ( ర్ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి; జూన్ 1988 – డిసెంబర్ 1989 విదేశ వ్యవహారాల శాఖ మంత్రి; 1991 మే 29 – 1996 కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగా; జూన్ 1991 -- 1996 మే 10 వరకు ప్రధానమంత్రిగా పని చేశారు. 71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదు ర్కొన్నారు. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చింది ఆయనే. ఆ తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హనుమకొండ నుండి లోకసభకు ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలలో, టిడిపి పోటీ లేకుండా ఐదు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది, గిన్నిస్ రికార్డు సృష్టించి, పదవ లోకసభలో అడుగిడి, పలు శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజీవ్ హత్య కారణంగా 1991 లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే, దేశ 10వ ప్రధాన మంత్రి పదవి చేపట్టారు.

భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న వ్యవస్థను, తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని, “భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా” పేరొందిన మేధావి. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్కరణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక శాస్త్రవేత్త గా ఉన్న మన్మోహన్ సింగ్ ను, ప్రత్యేకించి పిలిచి, దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది. దేశాన్ని బంగారం తాకట్టు పెట్టాల్సిన స్థితి నుండి, సూపర్ పవర్ గా తేర్చి దిద్దడానికి పునాది వేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా మార్కెట్ సరళీకరణ ఆర్థిక విధానాన్ని రూపొందించారు. సంస్కరణల 1992 లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ తీవ్రవాదాన్ని అణచి వేసింది ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖులను అపహరించినప్పుడు, వారి డిమాండ్లను లెక్క పెట్టక బందీలను విడిపించిన ఘనత ఆయనదే. 1998లో వాజ పేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలు పెట్టింది పీవీ ప్రభుత్వమే. ఆయన కాలంలోనే బాంబు తయారయింది. ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించారు. రాష్ట్ర విద్యా మంత్రిగా రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థ, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా నవోదయ విద్యాలయాలకు రూపకర్త అయినారు. 1973లో సీఎంగా భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి, పట్టణ పరిమితి చట్టాన్ని అమలు చేసిందీ పి.వి.నే.

ప్రధానిగా ఆయన హయాంలో 1992 డిసెంబర్ 6 న అయోధ్యలో బాబరీ మసీదును కూలగొట్టిన సంఘటనలో పీవి వైఖరి వివాదాస్పదమైంది. పథానిగా ఐదేళ్ళ పదవీకాలంలో అనేక అవినీతి ఆరోపణలను పివి ఎదుర్కొన్నారు. చివరి కేసులన్నీ వీగిపోయాయి. బహుభాషా పండితులు, 17 భాషలలో అలవోకగా మాట్లాడ గలిగిన మేధావి. 1940 లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాశారు. 1948 నుండి 51 వరకు కాకతీయ పత్రిక “సంపాదకునిగా” పని చేశారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విరచిత వేయి పడగలను, “సహస్ర ఫణ్” పేరుతో, హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు. 1968–74 మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. ఆయన రచనల్లో ప్రఖ్యాతి చెందినది “ఇన్‌సైడర్” అనే ఆత్మకథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాద మయింది. 1983 లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో, క్యూబా అధ్యక్షులు ఫిడేల్ ను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయతీ పరులు. చివరిదశలో కోర్టుల చుట్టూ తిరగడానికి సొంత ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి. నిజాం వ్యతిరేక పోరాట యుద్ధ తంత్ర నిపుణునిగా చివరకు స్వతంత్ర్య సముపార్జన దినం నాడు, 1947 ఆగస్టు 15 న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్న పోరాట యోధుడు. 2004 డిసెంబర్ 23 న తుది శ్వాస వదిలా రాయన. పి.వి. స్మృత్యర్థం హైదరాబాదులో భారత దేశంలోనే అతిపెద్ద ఫ్లై ఓవర్ కు పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే అని పేరుపెట్టారు. శంషాబాద్ విమానాశ్రయం ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకొని దీనిని నిర్మించి,19.10.2009 న ప్రారంభించారు. పివికి భారత రత్న అవార్డు ఇవ్వాలని సీఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తునే ఉన్నారు. శత జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించాలని కేసిఆర్ నిర్ణయించి, సీనియర్ నేత కేశవరావు అధ్యక్షతన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, అనురించడం ద్వారా కేసిఆర్, తెలుగు జాతి మహోన్నత వ్యక్తికి తగిన గౌరవం ఇవ్వడం ముదావహం.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# మత్తులో విద్యార్థులు చిత్తు కావద్దు

## జూనియర్ సివిల్ జడ్జి వి మాధవి

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మత్తులో విద్యార్థులు చిత్తు కావద్దని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారుహౌహౌఅంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ నేడు వివిధ రకాల మాదక ద్రవ్యాలు విద్యార్థులకు అందుబాటులోకి రావడం దురదృష్టకరం అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగ బాధితులకు చట్టపరమైన సేవలు మరియు మాదకద్రవ్యాల ముప్పు నిర్మూలన 2015 పథకం నేటి యువతని రక్షించడం కోసం ప్రభుత్వం రూపొందించినప్పటికి దాని గూర్చి అవగాహన లేక నేటి విద్యార్థులు, యువత మత్తులో చిత్తవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

పోలిసులు కూడా డ్రగ్స్ వాడకం మరియు విక్రయ ప్రాంతాలపై దృష్టి సారించి వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. డ్రగ్స్ ఆకర్షణకు నేటి టీనేజ్ విద్యార్థులు దూరంగా ఉండి, చదువుపై మాత్రమే దృష్టి సారిస్తే జీవితంలో ఉన్నతంగా రాణిస్తారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచేత డ్రగ్స్ కి దూరంగా ఉంటాం అని ప్రతిజ్ఞ




చేయించారు. అనంతరం మేజిస్ట్రేట్ కి కళాశాల అధ్యాపక బృందం శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి మెట్‌పల్లి ఎస్సై పబ్బా కిరణ్ కుమార్ న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి గడ్డం శంకర్ రెడ్డి, పుప్పాల భాను మూర్తి తోగిటి రాజ శేఖర్ ఎలాల మధుసూదన్ రెడ్డి నేరెళ్ల శ్రీధర్ గజెల్లి రామ్ దాస్ తలారి రాజశేఖర్ కోటగిరి చైతన్య బాస రాములు ప్రిన్సిపాల్ యస్ దేవరాం అధ్యాపకులు శ్రీనివాస్ ప్రతిభా స్వర్ణలత మంజుల పాల్గొన్నారు.

# క్యూబాపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలి

## సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

**ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్**

అమెరికా సామ్రాజ్యవాదం సోషలిస్టు క్యూబా దేశం పై ఆంక్షలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ, క్యూబా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ శనివారం సుల్తానాబాద్ రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్(సీఐటీయు )ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం సోషలిస్టు క్యూబా దేశం పై వివిధ రకాలుగా ఆంక్షలు విధించి ఆర్థిక దిగ్బంధనం చేయడం మూలంగా క్యూబా దేశ ప్రజలు ఆర్థిక సామాజిక ంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్కడ అనేక కంపెనీలు మూతపడి లక్షలాది మంది ఉపాధి కోల్పోతున్నారని, వ్యవసాయ రంగం నిర్వీర్యం అయిపోయిందని, చివరికి ఆ దేశంలో కరెంటు కూడా వాడుకునే పరిస్థితి లేదని అన్నారు , ఇలాంటి ఒక దుర్భర పరిస్థితిని సృష్టించి అక్కడ ప్రజల్లో సోషలిస్టు క్యూబా ప్రభుత్వంపై అక్కడి ప్రజలతో తిరుగుబాటు చేయించి, తద్వారా క్యూబాను లొంగదీసుకుని తన చెప్పు చేతుల్లో పెట్టుకోవాలని తద్వారా అక్కడి సహజ వనరులను కొల్లగొట్టాలని దుర్బుద్ధితో యుద్దోన్మది ట్రంపు ఈ రకమైన దుశ్చర్యలకు పాల్పడ్డారని అన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేసి అక్కడి క్యూబా ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరిచేందుకు కావలసిన తగు చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితిని డిమాండ్ చేశారు..



మొక్కవోని దీక్షతో అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సోషలిస్టు క్యూబా దేశాన్ని నిలబెట్టుకోవడం కోసం ఆకలితో అలమటిస్తూ చావనైనా చస్తాం కానీ అమెరికాకు లొంగిపోమనే నినాదంతో అత్యంత ధైర్యసహసాలతో పోరాడుతున్న క్యూబా ప్రజలకు సిఐటియు సంఘీభావాన్ని తెలియజేస్తుందని అన్నారు. కార్మిక వర్గం చైతన్యంతో ఇలాంటి అంతర్జాతీయ సంఘీభావ కార్యక్రమాల్లో పాల్గొని ప్రపంచ శాంతి కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షులు తాండ్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి నౌండ్ల బ్రహ్మచారి. రైస్ మిల్ గుమస్తాల సంఘం. అధ్యక్షులు మాతంగి రాజమల్లు. రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు. బండారి స్వామి. తిరుపతి. కిరణ్. రమేష్. విలాస్. పర్వతాలు. రాజయ్య. రమేషు. రాము. మహేష్. వెంకటేష్. లచ్చయ్య. రాజన్న. సురేషు. సుధాకర్ రావు. రామచంద్రరావు. శీను. కుమార్. యాకుబ్. ఐలయ్య. మల్లేష్. ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లు మాయం..



**దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్**

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు గ్రామాల అభివృద్ధి కొరకు 66 లక్షల ఇరవై వేల రూపాయల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు గొర్రెపల్లి గ్రామంలో 21 లక్షల ఇరవై వేల రూపాయలతోనూ మల్లాపూర్ గ్రామానికి 30 లక్షల రూపాయలతో సిరిపూర్ గ్రామానికి 15 లక్షల రూపాయలతోనూ పలు సిసి రోడ్లు సంబంధించిన పనులను ప్రారంభించగా, మరికొన్ని పనులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలా జలపతి రెడ్డి , సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి ,సీనియర్ నాయకులు సిరిపురం రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆద్వర్యంలో జువ్వాడి నర్సింగరావుకు ఘనంగా సన్మానం..

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి నాయి బ్రాహ్మణ సేవ సహకార సంఘం మంగలి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ముత్యాల రమేష్ వారిని ఘనంగా సన్మానించడం జరిగిందిహౌహౌఅధ్యక్షులు ముత్యాల రమేష్ మాట్లాడుతూ జువ్వాడి నర్సింగ్ అన్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు మా సంఘ సభ్యులకు అందరికీ ఎంతో సంతోషమైన విషయమని వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో పగడాల మహేష్హౌహౌనడికుడ పెద్ద సాయన్నహౌహౌచిట్యాల



సత్యనారాయణహౌహౌకొదురుపాక ముత్తయ్యహౌహౌవెల్లుల్ల సతీష్హౌహౌసమ్మెట గంగాధర్ రాసమల్ల శ్రీహరిహౌహౌకథలపురం భూమయ్యహౌహౌపసునూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శం యూత్ ఆధ్వర్యంలో గోండు గూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి కాసిపేట మండలంలో గోండుగూడా ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అమ్మ ఆదర్శం యూత్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, కంపాస్ బాక్సులు, పెన్సిల్లు, పలకలు, బలపాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నువ్వు గౌరవించే స్థాయి నుండి నిన్ను గౌరవించే స్థాయికి తీసుకెళ్లే శక్తి ఒక్క చదువుకే ఉందని విద్యార్థులు విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారుసూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శం యూత్ వ్యవస్థాపకుడు బండారి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన సుమన్, సభ్యులు అందె శ్రీకాంత్, ఆత్రం సంజీవ్ పాల్గొన్నారు. ఉపాధ్యాయురాలు శ్రీలత సహా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించిన అమ్మ ఆదర్శం యూత్ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

ఈ నెల 28 న ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని సుల్తానాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా వ్యవహరించి, సమీప పోలియో బూత్‌కు తమ చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.”రెండు చుక్కలు ప్రతి చిన్నారికి, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు” అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలకు అంతటి పుష్పలత పిలుపు నిచ్చారు.



# ఉప్పరిపల్లి గ్రామ ప్రజలకు అవగాహన..




**ప్రత్యక్ష సాక్షి, అచ్చంపేట**

ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామంలో సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సర్ ఓటరు సమగ్ర సవరణ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రత్యేకంగా స్క్రీన్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి, సీఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, వార్డ్ మెంబెర్స్ లక్ష్మి, సువర్ణ, పర్వతాలు, దామోదర్ రెడ్డి. గ్రామ దీూా శారద, ఎూూ లు రమేష్, రవి, పవన్ మరియు గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కేశవ్రెడ్డి, వెంకటేశ్వర్ రావు, శేఖర్ గౌడ్, నిరంజన్ పనుగంటి రవి పనుగంటి .పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# విన్నంతలో ఎన్ని వింతలో..



సంగీతం కాలక్షేపానికి సాధనం కాదు. శ్రావ్యమైన సంగీతం ఓ థెరపీ. మనసును ప్రశాంతంగా ఉంచే సాధనం ఇది. సంగీతానికి రోగాలను నయం చేసే శక్తి ఉందని పలు పరిశోధనల్లో తేలింది. చక్కటి పాటలు, మ్యూజిక్ వినడం వల్ల రక్త ప్రసరణ సజావుగా సాగుతుందనీ, ఊపిరితిత్తులు లయబద్ధంగా పనిచేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అమృతగానం వింటూ ఆదమరిస్తే.. మానసిక ఆందోళనలు తోకముడుస్తాయని అంటున్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనానికి సంగీతాన్ని మించిన మార్గం లేదు. అయితే, మానసిక ఒత్తిడికి గురైనప్పుడు పాటలు కాకుండా.. వాద్య సంగీతం వింటే మరింత మేలు కలుగుతుందట. ఉదయం కోడి కూసే వేళకు తోడిరాగం ఆస్వాదించండి.. తక్షణ ఉపశమనం లభించడం ఖాయం.

పాటలు వింటూ వ్యాయామం చేయడం వల్ల ఎక్కువ ఫలితం లభిస్తుంది. బరువు తగ్గాలని భావించేవారు సంగీతం వింటూ వ్యాయామం చేస్తే ఫలితాలు బాగుంటాయట. మనలో మరింత ఉత్సాహం పెరుగుతుంది. మానసికంగా, శారీరకంగా కూడా ఉల్లాసంగా ఉండవచ్చు. ఒళ్లు నొప్పులు తగ్గించడంలోనూ సంగీతం గుణం చూపిస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. అందుకే కొందరికి సర్జరీ సమయంలో, ఆ తర్వాత కూడా మంచి సంగీతం వినమని డాక్టర్లు చెబుతారు. గాయాలపాలైనప్పుడు రోజూ సంగీతం వినడం వల్ల నొప్పి నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. పిల్లల మెదడు ఎదుగుదలకూ సంగీతం తోడ్పడుతుంది. జోల పాటలు, రైమ్స్ వంటివి పిల్లల్లో ఐక్యూ స్థాయిని పెంచుతాయి. పాటలు వింటూ పెరిగే పిల్లలు, మిగతా వారితో పోల్చితే మరిన్ని తెలివితేటలు కలిగి ఉంటారని వైద్యులు చెబుతున్నారు. మహిళలు గర్భంతో ఉన్నప్పుడు మంచి సంగీతం వినడం వల్ల వారి కడుపులోని బిడ్డ కదలికల్లో మార్పు వస్తుందట. నెలలు నిండకుండా పుట్టిన పిల్లల్లోనూ ఆరోగ్యం మెరుగయ్యేందుకు సంగీతం సాయపడుతుంది. ఎన్నో మానసిక వ్యాధుల చికిత్సలో సంగీతం ఉపయోగపడుతుంది. అల్జీమర్స్ సమస్య ఉన్న వారు సంగీతం వింటే మతి మరుపును అధిగమించవచ్చు. ఆటిజంతో బాధపడుతున్న వారికి మ్యూజిక్ థెరపీ వల్ల వారి కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. డిప్రెషన్, ఆత్రుత, కోపం, భయం వంటి వాటిని తగ్గించే శక్తి సంగీతానికి ఉంది.

# కారంగా ఉంటుందని పచ్చిమిర్చిని పక్కన పెట్టేస్తున్నారా..

## ఈ లాభాలు తెలిస్తే ఇకపై అలా చేయరు..!

ఒకప్పుడు మన పూర్వీకులతోపాటు పెద్దలు కూడా పచ్చి మిర్చిని రోజూ తినేవారు. దీన్ని వారు తమ రోజువారి ఆహారంలో భాగం చేసుకునేవారు. చద్దన్నంలో పచ్చి మిర్చిని నంజుకుని తినేవారు. అయితే పచ్చి మిర్చి వల్ల కలిగే లాభాలు తెలిస్తే ఎవరైనా దీన్ని ఇష్టంగా తింటారు. ఒకప్పుడు మన పూర్వీకులు వీటిని రోజూ తినేవారు. అందుకనే వారు ఎంత వయస్సు వచ్చినా ఆరోగ్యంగా ఉండేవారు. ఈ క్రమంలోనే పచ్చి మిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిర్చి కారంగా ఉంటుందని చాలా మంది తినేందుకు ఆసక్తిని చూపించరు. కూరల్లో వచ్చినా పడేస్తుంటారు. కానీ పచ్చి మిర్చిలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.



రోగ నిరోధక శక్తికి..: పచ్చి మిర్చిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్లలో కన్నా పచ్చి మిర్చిలోనే అధికంగా విటమిన్ సి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక పచ్చిమిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. పచ్చి మిర్చిలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీంతో కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు తగ్గిపోతాయి. వృద్ధాప్యంలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు.

బరువు తగ్గేందుకు..: పచ్చి మిర్చిలో విటమిన్ బి6, బి9 అధికంగా ఉంటాయి. ఇవి మన శరీర మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఈ విటమిన్ల వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. నరాల బలహీన తగ్గుతుంది. మెడ, భుజాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. రక్తం పెరుగుతుంది. రక్తహీనత తగ్గుతుంది. పచ్చిమిర్చిలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

జీర్ణక్రియకు..: పచ్చిమిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది థర్మోజెనిక్ గుణాలను కలిగి ఉంటుంది. అంటే శరీర ఉష్ణోగ్రతను కాసేపు పెంచుతుందన్నమాట. దీంతో మెటబాలిజం పెరుగుతుంది. ఫలితంగా క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. కాబట్టి పచ్చి మిర్చిని తింటుంటే బరువును తగ్గించుకోవడం తేలికవుతుంది. పచ్చి మిర్చిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. పచ్చి మిర్చిని అధికంగా తింటే కడుపులో మంట వస్తుంది. కానీ మోతాదులో తింటే జీర్ణ క్రియకు సహాయ పడతాయి. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తాయి. ఇలా పచ్చిమిర్చితో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# అశ్వగంధ.. ఓ అద్భుతమైన మూలిక..

## ఇది అందించే ప్రయోజనాలు అమోఘం..

ఆయుర్వేదంలో అనేక రకాల మూలికలు ఉన్నాయి. అవి అనేక ఔషధ విలువలను కలిగి ఉంటాయి. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వాటిల్లో అశ్వగంధ కూడా ఒకటి. దీని పేరు మీరు వినే ఉంటారు. అశ్వగంధనే ఇండియన్ జిన్సెంగ్ అని, వింటర్ చెర్రీ అని కూడా పిలుస్తారు. ఇది మనకు మార్కెట్‌లో ఎక్కువగా పొడి రూపంలో లభిస్తుంది. అశ్వగంధకు చెందిన వేర్లను పొడిగా తయారు చేసి మనకు విక్రయిస్తారు. దీన్ని రాత్రి పూట పాలలో కలిపి తాగాల్సి ఉంటుంది. అశ్వగంధ చూర్ణాన్ని రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అనేక వ్యాధులను నయం చేసే శక్తి అశ్వగంధకు ఉందని వారు అంటున్నారు. అశ్వగంధ మనకు అనేక అద్భుతమైన లాభాలను అందిస్తుందని వారు చెబుతున్నారు. అశ్వగంధ ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నేటి తరుణంలో చాలా మంది నిత్యం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. అలాంటి వారు అశ్వగంధను వాడుతుంటే ప్రయోజనం ఉంటుంది. ఈ పొడిని తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. అశ్వగంధ పొడిని తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట దీన్ని తీసుకుంటే మరుసటి రోజు మొత్తం ఉత్సాహంగా ఉంటారు.

పురుషుల శృంగార సామర్థ్యానికి.. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు కండరాల నొప్పుల బారిన పడుతుంటారు. అలాంటి వారు అశ్వగంధ చూర్ణాన్ని పాలతో కలిపి తీసుకుంటే ఆయా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తిరిగి పనిచేసేందుకు కావల్సిన శక్తి శరీరానికి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. దేహం చక్కని ఆకృతిని పొందుతుంది. అశ్వగంధను తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు



ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా శోషించుకుంటాయి. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం సైతం పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. అశ్వగంధ పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది వారి జననావయవాలకు రక్త సరఫరా జరిగేలా చూస్తుంది. దీంతో శృంగారంపై ఆసక్తి పెరుగుతుంది. వీర్యం వృద్ధి చెందుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

మెదడు పనితీరుకు..: అశ్వగంధను తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పొడిని తీసుకుంటే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి కూడా అశ్వగంధ మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అశ్వగంధ పొడి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇలా మనకు అశ్వగంధ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే దీన్ని తీసుకునే ముందు డాక్టర్ సలహాను పాటించాలి. కొందరికి ఇది పడకపోవచ్చు. కనుక డాక్టర్ సలహా మేరకు దీన్ని వాడుకుంటే మంచి ఫలితాలను రాబట్టవచ్చు.

# ఆరోగ్యంగా ఉన్నప్పుడే..



మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడు చేసే దాన ధర్మాలే నిజమైనవి. మంచి పనులు చేయాలని భావించి దానికి కట్టుబడి ఉండాలి. తన శక్తి మేరకు దైవ మార్గంలో ధనాన్ని ఖర్చు పెట్టాలి, దానాలు చేయాలి. మంచి పనులు చేస్తూ చనిపోతే తగినంత పుణ్యఫలం వస్తుంది. అయితే జీవితమంతా మంచిపనులు, దానాలు చేయకుండా కేవలం ముసలితనంలో, మరణ దశలో చేయడం సత్ఫలితాలను ఇవ్వవు. అల్లాహ్‌ను విశ్వసించి, ఆయన మార్గంలో పోరాడటం, దానం చేయడం ఉత్తమమైన సత్కార్యం. పని రాని వాళ్లకు పనిచేసి పెట్టడం, పనిచేసే వాళ్లకు సాయపడటం కూడా పుణ్య ఫలితాన్ని కలిగించేవే. ప్రతి తస్బీహ్ పలుకు ఒక సత్కార్యమే. అల్లాహ్‌ను కీర్తించడం, మంచిని ఆదేశించడం కూడా మంచిపనులే. సాటివారిని నవ్వుతూ పలకరించే మంచి నడవడిక కూడా మంచిపనే. ఇతరులను మాటలతో కాని, చేతలతో కాని హింసించకుండా ఉండటం కూడా గొప్పపనే. అందరూ ప్రార్థనలు చేసే మసీదులను శుభ్రం చేయడం దైవానికి ఇష్టమైన మంచిపని. ఇతరుల కోసం, భావితరాల కోసం పండ్ల చెట్లను నాటడం ఎంతో పుణ్యకార్యం. కష్టపడి చేసిన సత్కార్యానికి పుణ్యఫలం ఎక్కువగా ఉంటుంది. మన దగ్గర ఉన్న గుక్కెడు మేకపాలతో ఇతరుల దాహార్తి తీర్చినా పుణ్యప్రదమే. మంచి మనసుతో ఒక్క ఖర్జూరపు ముక్క దానం చేసినా మనం నరకాగ్ని నుంచి తప్పుకోవచ్చు. భూతదయ కలిగి ఉండటం, నలుగురు నడిచే బాటను శుభ్రం చేయడం, నమాజు కోసం మసీదు వైపు వేసే అడుగులు, ఇతరుల తగాదా పరిష్కరించడమూ మంచిపనుల ఖాతాలోకే వస్తాయి.

## అందానికి సబ్జా సాయం!

సబ్జా గింజలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ముఖ్యంగా, వేసవిలో వేధించే వేడిని తగ్గిస్తాయి. శరీరం నుంచి టాక్సిన్స్‌ను బయటికి పంపడంలోనూ సాయపడుతాయి. అయితే, అందాన్ని కాపాడటంలోనూ సబ్జా గింజలు ముందుంటాయి. చర్మాన్ని లోలోపలి నుంచి శుభ్రం చేయడంలో సబ్జా గింజలు సమర్థంగా పనిచేస్తాయి. వీటిలో సహజంగా ఉండే డీటాక్స్ గుణాలు.. చర్మం లోపలి పొరల్లో చేరిన టాక్సిన్లను బయటికి పంపిస్తాయి. దాంతో చర్మం కాంతిమంతంగా మారుతుంది. మొటిమలూ తగ్గుముఖం పడతాయి.

తక్కువ క్యాలరీలు, అధిక ఫైబర్‌తో నిండిన సబ్జా గింజలు.. ఆకలిని నియంత్రిస్తాయి. ఫలితంగా బరువు తగ్గడంలో సాయపడతాయి. సబ్జా గింజల్లో ఉండే యాంటి బయోటిక్, యాంటి ఫంగల్, యాంటి మైక్రోబియల్ లక్షణాలు.. చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇందుకు కారణమయ్యే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. సబ్జాలో ఉండే చర్మ స్థితిస్థాపక లక్షణాలు.. చర్మం త్వరగా కోలుకోవడానికి తోడ్పడతాయి.

చర్మానికే కాదు.. జుట్టుకూ సబ్జా గింజలు మంచి పోషణ అందిస్తాయి. వీటిలో అధికంగా లభించే విటమిన్ కె, బీటా కెరోటిన్, ఇతర ప్రొటీన్లు.. జుట్టు, కుదుళ్లు దృఢంగా ఉండేలా చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది.



# సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందాలంటే..

# ఈ ఆకుల జ్యూస్‌ను తీసుకోవాల్సిందే..!

ప్రతి ఏడాది లాగా కాకుండా ఈసారి కాస్త ముందుగానే వర్షాకాలం సీజన్ వచ్చింది. ప్రతి ఏడాది జూన్ 3వ వారంలో ఈ సీజన్ మొదలవుతుంది. కానీ మే నెల చివరి వారంలోనే అనూహ్యంగా నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయి. దీంతో వాతావరణం చల్లబడింది. వేసవి తాపం నుంచి ఉపశనం లభించింది. అయితే అంతా బాగానే ఉంటుంది కానీ సీజన్ మారినప్పుడు దగ్గు, జలుబు, జ్వరం అందరినీ ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఈ సీజన్‌లో దోమలు విజృంభిస్తాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు కూడా ప్రబలుతుంటాయి. అయితే ఈ సీజన్ లో మన ఆరోగ్యం సురక్షితంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవాల్సి ఉంటుంది. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే అందుకు బొప్పాయి ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి.

జీర్ణ సమస్యలకు..: బొప్పాయి ఆకుల పేరు చెప్పగానే అందరికీ డెంగీ జ్వరానికి సంబంధించిన ప్లేట్‌లెట్ల విషయమే గుర్తుకు వస్తుంది. డెంగీ వచ్చిన వారిలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుంది. దీంతో బొప్పాయి ఆకుల రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీంతో ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగి త్వరగా జ్వరం నుంచి కోలుకుంటారు. అయితే బొప్పాయి ఆకులు కేవలం ఇందుకే కాదు, ఇంకా అనేక రకాల అనారోగ్య సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల జ్యూస్‌లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. కనుక అజీర్తి ఉన్నవారు ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. తిన్న ఆహారం జీర్ణమై అజీర్తి తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

షుగర్ తగ్గేందుకు..: జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవారు బొప్పాయి ఆకుల రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. మలబద్దకం ఉన్నవారికి కూడా ఈ ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల్లో పపైన్‌తోపాటు ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. అందువల్ల బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై దద్దుర్లు ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆయా సమస్యలను వెంటనే తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని పలువురు సైంటిస్టులు జంతువులపై చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది. బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. దీన్ని శరీరం సక్రమంగా వినియోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

రోగ నిరోధక శక్తికి..: బొప్పాయి ఆకుల్లో విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. బొప్పాయి ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది.

ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా చూస్తుంది. బొప్పాయి ఆకుల పేస్ట్‌ను జుట్టుకు నేరుగా అప్లై చేయవచ్చు.

దీంతో చుండ్రు, దురద, జుట్టు రాలడం తగ్గిపోతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బొప్పాయి ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే బొప్పాయి ఆకుల రసాన్ని రోజుకు 2 సార్లు, పావు టీస్పూన్ మోతాదులోనే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే అలర్జీలు వచ్చి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, విరేచనాలు అవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలర్జీలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను సేవించకూడదు.

# మేనికి.. పసుపు నూనె



ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడటంలో 'పసుపు' ముందుంటుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన నూనె కూడా అందాన్ని అందలం ఎక్కిస్తుందని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. ముఖంపై మొటిమలు, మచ్చలకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తిని క్రమబద్ధం చేయడంలో పసుపు నూనె సమర్థంగా పనిచేస్తుంది. ఫలితంగా మొటిమల బెడద తగ్గుతుంది. పసుపు నూనెలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి కావాల్సిన తేమను అందించి, పొడి చర్మం సమస్యను దూరం చేస్తాయి. ఇక ముఖంపై ముడతలు, గీతలను నివారించడం వల్ల మేనిఛాయ మరింత మెరుగవుతుంది.

పసుపు నూనెలో యాంటి మైక్రోబియల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే 'కర్కుమిన్' అనే సమ్మేళనం.. చర్మ సంబంధ ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. మొటిమలు, తామర, సొరియాసిస్ వంటి చర్మ సమస్యలనూ తగ్గిస్తుంది. ముఖంపై ఏర్పడే కొన్ని రకాల మచ్చలనూ నివారిస్తుంది.

ఇందులోని యాంటి ఆక్సిడెంట్స్.. ఫ్రీరాడికల్స్‌ను సమతుల్యం చేస్తాయి. చర్మకణాలు దెబ్బతినకుండా కాపాడి.. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింప జేస్తాయి. చర్మంపై మడతలు, మచ్చల్ని దూరం చేస్తాయి. దాంతో.. చర్మం ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది.

# శని... త్రయోదశి పురస్కరించుకొని రుద్రేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు..

## శనిని పూజిస్తే... శని గ్రహ దోషాలు తొలగిపోతాయి..

## ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

శని త్రయోదశి సందర్భంగా రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఉదయం ప్రాతఃకాల నిత్యాన్ని కా కార్యక్రమాలు నిర్వర్తించి ఆలయ నాట్య మండపంలో నవగ్రహాలలో 7 వ గ్రహమైన శనేశ్వర ఉత్సవ మూర్తికి శని సూక్త, అంగ న్యాస,కరన్యాస మూల మంత్రయుక్తంగా స్వామివారికి నువ్వుల నూనెతో తైలాభి షేకాలు నిర్వహించి, నల్ల నువ్వులతో అర్చనాది కార్యక్రమాలు నిర్వర్తించి నల్ల వస్త్రములతో అలంకరించి పూజించడం జరిగినది. మహా తేజస్సుతో వెలుబొందే శని నీళి వర్ణంలో నీల గంధాన్ని నీలిరంగు పుష్పాలను నీలి రంగు వస్త్రాలను ధరించి ఉంటాడు. ఆయన ఛత్రం రంగు కూడా నీలమే ఇక్కడ నీలి వర్ణమంటే నలుపు. పంచం గాలను అనుసరించి శని త్రయోదశి నిర్వర్తించడం జరిగినది. శనీశ్వరుడు నెమ్మదిగా నడుస్తాడు కాబట్టి శనికి మందుడని పేరు, నవగ్రహాలలో శని ది కర్మాధికారి స్థానం జీవుల పాపపుణ్యాలకు తగిన ఫలాలను అనుగ్రహిస్తాడు ఫలితాలను అందించడంలో మాత్రం శని అత్యంత వేగంగా ప్రభావశీలంగా పనిచేస్తాడు. క్రూర గ్రహాలుగా జ్యోతిష్య శాస్త్రం చెప్పిన శని గ్రహం అంటే చాలామంది భయపడతారు ప్రజల్లో శని దోషాల పట్ల ఉన్న అపోహలు స్వార్ధపరుల చేతిలో మోసపోవడానికి కారణం అవుతున్నాయి, నిజానికి శని ప్రభావాలు అందరికీ ఒకేలా వర్తించవు. మన సాంప్రదాయ ప్రకారం శనిని పూజిస్తే శని గ్రహ దోషాలు తొలగుతాయి.

ఏలినాటి శని,అష్టమ శని,అర్ధాష్ట శని,జన్మంతర శని, జరుగుతున్న రాశుల వారు శనిని ఆరాధించారు. శని మహాదశ, అంతర్దశ జరుగు తున్న వారు జాతకంలో శని చెడు స్థానాలలో ఉండగా జన్మించిన వారు శని దోష పరిహారం కోసం స్వామిని పూజించారు. ప్రతి వ్యక్తి



జీవితంలోని సగటున 30 ఏళ్లకు ఒక్కసారి ఏలినాటి శని వస్తుంది అది ఏడున్నర సంవత్సరాలు కనీసంగా ఉంటుంది.జన్మరాశి నుండి 12,1,2, స్థానాలలో శని సంచారం చేస్తున్న కాలాన్ని ఏలినాటి శనిగా వ్యవహరి స్తారు ప్రస్తుతం శని దను సంచారం చేస్తున్నాడు అందువల్ల వృచ్చిక,ధనస్సు, మకర రాశి వారికి ఏలినాటి శని ఉంది. ప్రతి వారి జీవితంలోను అవే 30 ఏళ్లలో ఒకసారి ఏలినాటి శని తో పాటే అష్టమ శని, అర్ధాష్ట శని,కాలాలు కూడా నడుస్తాయి. జాతకులు అందరూ దేవాలయంలో జరిగినటువంటి శని పూజలో పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి తైలాభిషేకం నిర్వర్తించు కున్నారు. వైదిక కార్యక్రమా లను ఆలయ ప్రధాన అర్చకులు గంగూ ఉపేందర్ శర్మ , ప్రణవ్, మణికంఠ శర్మ అవధాని, కాశి లింగా చారి, ప్రముఖ వ్యాపార వేత్త కరాని గ్రూప్ అధినేత కరాని పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వా హణ అధికారి డి.అనిల్ కుమార్,ఆలయ సిబ్బంది మధుకర్,రామకృష్ణ పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌లపై చట్టరీత్యా చర్యలు తప్పవు..

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

ఆస్తుల రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగినట్లు రుజువైతే చట్టరీత్యా చర్యలు తీసుకొని వాటిని రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సెక్షన్ 77 -ఏ కింద ఇదివరకే జరిగిన కొన్ని రిజిస్ట్రేషన్ల కేసుల గురించి జిల్లా జిల్లాస్థాయి కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వివిధ రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగినట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో.. వాటిని ప్రభుత్వ నియమ నిబంధన మేరకు పరిశీలించి రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విధి నిర్వహణలో భాగంగా ఆయా రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోని అధికారుల వ్యవహరించిన తీరువల్ల క్రయ, విక్రయదారులకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్ ఆర్డీఓలు రామ్మోహన్, ఆర్బిఎస్కె శ్రీనివాస్, వసంతబాబు, కమిటీ కన్వీనర్ జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి శ్రీనివాసులు, కనేకల్ సబ్ రిజిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ..

మల్లాపూర్, ప్రత్యక్ష సాక్షి

కొయ్యూర్ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచారు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు. ఆర్ఎంపీ గ్రామీణ వైద్యులు దేవి భూమయ్య ప్రత్యేక ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లకావత్ సవేందర్ ముఖ్య అతిథిగా హాజరై, వార్డు సభ్యులు లకావత్ లక్ష్మీ-తిరుపతి, మందారపు రవళి-ప్రశాంత్, పంతకాని శశితో కలిసి పిల్లలకు విద్యా సామగ్రిని అందజేశారు.

**సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య..** ఈ సందర్భంగా ఉపసర్పంచ్ లకావత్ సవేందర్ మాట్లాడుతూ.. నేటి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌తో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన చదువు అందుతోందని గుర్తుచేశారు. కొయ్యూర్ గ్రామ ప్రజలందరూ



ప్రైవేట్ బడులకు వెళ్లకుండా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఈ ఉచిత సేవలను, వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఐటీఐ మరియు ఏటీసీలలో ఈనెల 30వరకు దరఖాస్తుల స్వీకరణ




ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ మరియు ఏటీసీలలో 2026 -27 విద్యా సంవత్సరం కు ఆగస్టు సెషన్స్ కొరకు 1 ర్ ఫేస్ దరఖాస్తుల సమర్పణ ఈనెల 30వ తేదీ వరకు స్వీకరించబడునని ఐటిఐ ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ గంట్యాల రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తులు ఆన్లైన్ లో చేసుకోవాలని తెలియజేశారు.ఇట్టి అవ కాశాన్ని జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగము చేసుకోగలరని ఆయన తెలిపారు. వివరాల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. 8500463301, 850046 3313, 9666222621.

# కోరుట్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని

## మంత్రిహౌపొన్నం ప్రభాకర్‌కి కోరుట్ల ఎమ్మెల్యే వినతి..

ప్రత్యక్ష సాక్షి కోరుట్ల టౌన్ ప్రతినిధి

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో అత్యవసరముగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని శనివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌హౌహౌని కోరిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కోరుట్ల పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా కోరుట్లలో ప్రత్యేకంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌హౌహౌతెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిహౌహౌపొన్నం ప్రభాకర్‌హౌహౌని కలిసి వినతి పత్రం అందజేశారు అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర ఘటనల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు కోరుట్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు అత్యంత అవసరమని తెలిపారు.ప్రజల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కోరుట్లలో అత్యవసరముగా ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని మంత్రిహౌహౌని కోరారు.



# తెలంగాణ రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టుల ఆత్మగౌరవమే తమ లక్ష్యం : కాదేపురం గంగన్న..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న మాట్లాడుతూ. దళిత, గిరిజన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న సామాజిక వివక్షను ఖండిస్తూ, అక్రిడేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29వ తేది సోమవారం రోజున హైదరాబాద్‌లోని ఐ డ పి ఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ బలోపేతంలో భాగంగా కోటగిరి మండల కేంద్రానికి విచ్చేసిన అయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రిడే షన్ల విషయంలో దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యం కొనసాగుతోందని, దళిత, గిరిజన జర్నలిస్టులను పక్కన పెట్టే విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని, అర్హులైన ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు.

రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు అన్యాయం జరుగుతోందని అన్నారు. 2026లో ముగిసిన అక్రిడేషన్లను సంవత్సరాల తరబడి కొనసాగించడపై అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు అక్రిడేషన్ కమిటీలలో స్థానం కలిగించినప్పుడే దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు నూరుశాతం రాయితీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెద్ద పత్రికలు, చిన్న పత్రికలు, యూటూబ్ చానళ్ళు అని భేదం తీసుకొని వచ్చి, జర్నలిస్టుల మధ్య చిచ్చుపెట్టడం ప్రభుత్వానికి తగదని ఆయన అన్నారు.


ఈ నెల 28వ తేదీలోగా తమ దళిత, గిరిజన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి అయన డిమాండ్ చేశారు. లేదంటే జరిగే ఎలాంటి నష్టానికైనా ప్రభుత్వమే బాధ్యత వహించాలని అయన హెచ్చరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చూపించిన మార్గంలోనే తాము నడుస్తున్నామని, అలాగని మా దళిత, గిరిజన జర్నలిస్టులకు అన్యాయం జరిగితే మాత్రం ఊరుకునే ప్రసక్తేలేదని అయన ప్రకటించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి దళిత, గిరిజన జర్నలిస్టులు, దళిత, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక న్యాయవాదులు తమ మద్దతును ప్రకటించి, పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ పిలుపునిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల సైదయ్య, గాయక్వాడ్ రాము, మోరే జీవన్ ,భీమ్ రావు, బ్యాగరి రాములు, పూణే అర్జున్ ఎర్రోళ్ల యాదవరావు,తదితరులు పాల్గొన్నారు.



# శాంతి, త్యాగాలకు ప్రతీక మొహర్రం: సర్పంచ

మల్లాపూర్, ప్రత్యక్ష సాక్షి

మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్న తూండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం క్రాంతి కుటుంబ సమేతంగా కొయ్యూరు గ్రామంలో కొలువైన పీర్ల దేవుళ్లను దర్శించుకున్నారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన ఆయన, స్వహస్తాలతో తయారు చేసిన గజమాలను దేవుళ్లకు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్రాంతి మాట్లాడుతూ.. మొహర్రం పండుగ శాంతి, త్యాగాలకు ప్రతీక అని కొనియాడారు. కొయ్యూరు పీర్ల దేవుళ్లు భక్తుల కోర్కెలు తీర్చే మహిమగలవారన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ క్రాంతిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# రీజనల్ ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి ఆంజనేయరావు వినతి.. బీసీ సంఘాల నేతలు

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

ప్రైవేటు జూనియర్ కళా శాలల ఆఫిలియేషన్ (గుర్తింపు)వెంటనే పూర్తి చేయాలనీ బీసీ సంఘాల నేతలు శనివారం రీజనల్ ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి ఆంజనేయరావు కు వినతి సమర్పించారు. విద్యా సంవ త్సరం ప్రారంభమై 15 రోజులు గడిచిపోతున్న ప్రైవేటు జూని యర్ కళాశాలకు గుర్తింపు రాకపోవడంతో అయోమయం లో విద్యార్థులు ఉన్నారు.

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు వెంటనే కళాశాలల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయా లని బిసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ , యువజన సంఘం నాయ కులు మాదాసు సంజీవ్ తో కలిసి ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి కి వినతి పత్రం సమర్పించారు.

# “మెట్‌పల్లి లైన్స్ క్లబ్” జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా జువ్వాడి నర్సింగారావు



డి సుధాకర్ ప్రత్యక్షహౌసాక్షిహౌమెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో లయన్స్ క్లబ్ ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా లయన్స్ ఎన్ రాజారెడ్డి గారి ఆధ్వర్యంలో ఇ న స్ట లే ష న్ హౌ హౌ ని ర్వ హి ం చ డ ం జరిగిందిహౌహౌముఖ్యఅతిథిగారాష్ట్రవెల్మ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావుహౌహౌముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో జువ్వాడి నరసింగరావు లయన్స్‌ఎన్ రాజిరెడ్డిహౌహౌజ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం మెట్‌పల్లి లైన్స్ క్లబ్ 2026 ,27 సంవత్సరం నూతన అధ్యక్షులుగా వెల్మల శ్రీనివాసరావుహౌహౌకార్యదర్శిగా బొమ్మల శివహౌహౌకోశాధికారిగా జోగ జగదీశ్వర్‌హౌహౌప్రమాణ స్వీకారం చేశారు అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న జువ్వాడి నర్సింగరావుహౌహౌమాట్లాడుతూ మెట్పల్లి లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు మరువరాలేదని మూడు మండలాలు మరియు మెట్పల్లి పట్టణంలో ఉచిత కంటి శిబిరాలు క్యాన్సర్ శిబిరాలు అలాగే గుండెకు సంబంధించిన శిబిరాలు డయాబెటిక్ టెస్టులు ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ అవార్డుమెట్పల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షుని కి రావడం సంతోషకరమని ఇకముందు మరిన్ని సేవలు చేయాలని వారికి నా తరఫున సహాయ సహకారాలు ఉంటాయని అలాగే వారి కోరిక మేరకు లైన్స్ క్లబ్ కోసం స్థలం అడిగారని దానిని త్వరలో ఏర్పాటు చేస్తానని అన్నారు. లయన్స్ ఎన్ రాజారెడ్డి గారు మాట్లాడుతూ మెట్పల్లి లైన్స్ రాష్ట్రంలోనే టాప్ ర్యాంకు సాధించిందని 12 ఉచిత కంటి శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా 350 మందికి ఉచిత కంటి చికిత్స చేయించడం జరిగిందని అలాగే బసవక తారక క్యాన్సర్ వారి సహకారంతో మెట్పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాలలో ప్రజలకు క్యాన్సర్ టెస్టులు చేయించడం జరిగిందని ఇది ఇంతవరకు ఎక్కడ చేయడం లేదని మెట్పల్లి లయన్స్ క్లబ్ వారు సాధించారని పేదలకు చెద్దర్లు పంపిణీ అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాలు చేయడం మంచి కార్యక్రమం అని ఈ సంవత్సరం రెండోసారి అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెల్మల శ్రీనివాస్ రావుహౌహౌఇంకా సేవా కార్యక్రమం చేయాలని ఇప్పటివరకు చేసిన సేవా గుర్తించి వారిని అభినందిస్తున్నానని అన్నారు.

లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు వేల్మల శ్రీనివాసరావుహౌహౌమాట్లాడుతూ ఇంతవరకు చేసిన సేవలకు గుర్తించి మరోసారి అధ్యక్ష బాధ్యతలు అందించిన లైన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అదేవిధంగా అందరితో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు ఈ సంవత్సరం చేస్తానని అలాగే అందరి సహకారంతో నాకు ఇంటర్నేషనల్ అవార్డు రావడం నాకు ఉత్సాహాన్ని పెంచిందని అలాగే సేవా కార్యక్రమంలో మనం 12 ఐ క్యాంపుల ద్వారా 350 మంది కంటి ఆపరేషన్లు డయాబెటిక్ టెస్టులు మూడు మండలాల్లో చేయడం క్యాన్సర్ శిబిరాలు ఏర్పాటు చేయడం అలాగే ప్రభుత్వ హాస్పిటల్ ముందర చేయడం ద్వారా రోగులకు ఇబ్బంది లేకుండా అన్నప్రసాద కార్యక్రమాలు అత్యధిక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి కోశాధికారికాలను శాలువాతో సన్మానం చేసి అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు పోహార్ తుకారంహౌహౌఇల్లెందుల శ్రీనివాస్ దొంతుల ఆంజనేయులుహౌహౌపోలీస్ శ్రీనివాస్‌హౌహౌమర్రి భాస్కర్ లయన్స్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com